వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 08 నవంబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 153



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



కొడంగల్-నారాయణపేట-మక్తల్ ప్రాజెక్టుతో

చుక్క నీరు అందలేదు

హైదరాబాద్: కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని భారీగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా మార్చుకుంటోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. “ఈ ప్రాజెక్టు వ్యయం 2014లో రూ.1,450 కోట్లు ఉంది. ఇప్పుడు రూ.6,825 కోట్లకు చేరింది. అయినా ఇప్పటివరకు చుక్క నీరు కూడా అందలేదు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తున్నారు” అని విమర్శించారు



71% పూర్తయిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ

రూ.714.73 కోట్లతో ప్రపంచస్థాయి సౌకర్యాలు: కిషన్‌రెడ్డి

ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉండేలా నిర్మిస్తున్న సికింద్రాబాద్ స్టేషన్ పునరభివృద్ధి పనులు 71% పూర్తయ్యాయని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు. రూ.714.73 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో... స్టేషన్‌కు ముందు, వెనుక వైపు.. కొత్త భవనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ మేరకు స్టేషన్ పనుల వివరాలు, ఫొటోల్ని కిషన్‌రెడ్డి ‘ఎక్స్’లో పోస్టు చేశారు. స్కైవాక్‌తో నేరుగా మెట్రో రైలుకు ఈ స్టేషన్ అనుసంధానం అవుతుందన్నారు. ప్రస్తుతం రోజూ 180 రైళ్లతో లక్షన్నర మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ స్టేషన్‌లో ఉత్తర, దక్షిణ దిశల్లో కొత్త భవనాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ‘రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) భవనం, కాజీపేట వైపు ఫుట్ ఓవర్ బ్రిడ్జి, దక్షిణం వైపు స్టేషన్ భవనం గ్రౌండ్ ఫ్లోర్, ప్రయాణికుల రాకపోకల ప్రాంతాలు, దక్షిణ బేస్‌మెంట్, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నిర్మాణాలు పూర్తయ్యాయి. ఉత్తర, దక్షిణ వైపులా స్టేషన్ భవనాల నిర్మాణం, నార్త్ మల్టీలెవల్ కార్ పార్కింగ్, బేస్‌మెంట్, ఎయిర్ కాన్‌కోర్స్, హైదరాబాద్ వైపు ఫుట్ ఓవర్ బ్రిడ్జి, కవర్ ఓవర్ ప్లాట్‌ఫాంలు, ట్రావెలేటర్లతో కూడిన ఎఫ్ఓబీలు, మెట్రో కనెక్టివిటీ, ప్లాట్‌ఫాం ఫ్లోరింగ్ పనులు జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోంది’ అని కేంద్ర మంత్రి తెలిపారు.



ఎల్‌నినో, కాళేశ్వరం, గోదావరి జలాలపై

అసెంబ్లీలో చర్చిస్తాం

- కాసుల కక్కుర్తి వల్లే మేడిగడ్డ కూలింది
- కరవు కాలంలో నీరివ్వలేని పరిస్థితి ఏర్పడింది
- పేరు, ఊరు, అంచనాలు మార్చి కాళేశ్వరం కడితే..
- భారాస హయాంలోనే నిరుపయోగమైంది
- దాంట్లో అక్రమాలపై సీబీఐ విచారణ కోరితే..
- విపక్షనేతలు దిల్లీ వెళ్లి అడ్డుకున్నారు
- సంక్రాంతి తర్వాత ‘ప్రజాబలం’ కార్యక్రమం
- హకీంపేట రైతు మేళా సభలో సీఎం రేవంత్‌రెడ్డి

ఎల్‌నినో వల్ల ప్రపంచ వ్యాప్తంగా కరవు వస్తే.. తెలంగాణలో మాత్రమే వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఎల్‌నినో, కాళేశ్వరం, గోదావరి జలాలపై డిసెంబరులో రెండు రోజులపాటు అసెంబ్లీలో చర్చకు అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. కేసీఆర్ తన కుటుంబ సభ్యులను మొత్తం తీసుకురమ్మని చెప్పండి.. నిజాలు బయట పెడతాం. సీఎం

“తెలంగాణ వస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని 2009లో ప్రజలు కేసీఆర్‌ను ఇక్కడి నుంచే పార్లమెంటుకు పంపారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మక్తల్, కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తవుతాయని అంతా అనుకున్నారు. వైఎస్ హయాంలో 16.40 లక్షల ఎకరాలకు నీరందించేందుకు రూ.38 వేల కోట్ల అంచనాతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించారు. 2013 నాటికి దాదాపు రూ.15 వేల కోట్లు ఖర్చు పెట్టారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఉంటే ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేవి. కేసీఆర్ సీఎం అయ్యాక.. కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టు ఇస్తామంటే.. అవసరం లేదంటూ ప్రాణహిత-చేవెళ్లను అర్ధంతరంగా ఆపేసి కాళేశ్వరం కట్టారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడే అది కూలిపోయింది.



పోస్టుల పండేరానికి రంగం సిద్ధం..
హైకమాండ్ నజర్‌లో నేతల పనితీరు!



13,629 అడుగుల ఎత్తులో ల్యాండింగ్..
వాయుసేన రికార్డు జల్వా!



సరిహద్దు సైనికులతో దీపావళి..
మోదీ పండుగ ప్లాన్!

పించన్ల పండుగ..

4.5 లక్షల మందికి చేయూత భరోసా!

హైదరాబాద్, నవంబర్ 07:

నిరుపేదోళ్లకు కాంగ్రెస్ సర్కారు దీపావళి గిఫ్ట్ ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా మరో 4.5 లక్షల మందికి కొత్త చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు మంత్రి సీతక్క ప్రకటించింది. రేపు 8న కోడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మంజూరు పత్రాల పంపిణీ షురూ చేస్తరంట. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నేత, గీత కార్మికులకు ప్రాధాన్యం. ఈ నెల నుంచే లబ్ధిదారుల ఖాతాల్లో పింఛన్ డబ్బులు జమ కానున్నాయి.



గోదావరి నీళ్లే నల్గొండకు శ్రీరామరక్ష: కవిత



డిండి: కృష్ణా, గోదావరి రెండు నదుల్లో గోదావరి నీళ్లే నల్గొండకు శ్రీరామరక్ష అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నల్గొండ జిల్లా డిండి జలాశయాన్ని శనివారం సందర్శించి డిండి ఎత్తిపోతల పథకానికి నీటి వనరులపై ప్రజంటేషన్ ఇచ్చిన ఆమె అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పట్టభద్రులకు రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని సహించమని చెప్పే అవకాశం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నా ప్రతిపక్ష పార్టీలు నిద్రపోతున్నాయని ఆరోపించారు.రాష్ట్రంలో మహిళలు, కార్మికులు, వృద్ధులు, వితంతువులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ, ఖమ్మం, వరంగల్ అభ్యర్థి శ్రీకాంత్‌గౌడ్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ అభ్యర్థి ఆకాశ్‌లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ, ఆంధ్ర విడిపోయినప్పటికీ కేసీఆర్, రేవంత్‌రెడ్డి కృష్ణానదిపై ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదని విమర్శించారు. నల్గొండకు కృష్ణ, గోదావరి వంటి జీవ నదులు ఉన్నప్పటికీ పంటలు ఎండటం శాపమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికలు సక్రమంగా జరగాలంటే సీఈసీ జ్ఞానేశ్ వైదొలగాల్సిందే


కొచ్చిన్: కేంద్రంలో ప్రభుత్వ మార్పిడికి ప్రజలు సిద్ధంగా ఉండాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పిలుపునిచ్చారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీ ప్రభుత్వం ఓటమి తథ్యమని జోస్యం చెప్పారు. సర్ కసరత్తు, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు వ్యతిరేకంగా కొచ్చిన్‌లో ఆదివారం నిర్వహించిన నిరసన సభలో దీప్కే ప్రసంగించారు. ఎన్నికల ద్వారానే ప్రభుత్వం మారిపోతుందన్నారు. అది జరగాలంటే ఎన్నికల వ్యవస్థ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు.



వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

32 గల్ఫ్ మృతుల కుటుంబాలకు

రూ.1.60 కోట్ల ఎక్స్‌గ్రేషియా మంజూరి.



GOVERNMENT OF TELANAGANA
ABSTRACT
Gen. Admn. (NRI) Dept. – Sanction of Financial Assistance of Rs. 5.00 lakhs to the family member of deceased Gulf workers - Administrative Sanction - Orders - Issued.
GENERAL ADMINISTRATION (NRI) DEPARTMENT
G.O.Rt.No.1603 Date:03-11-2026.
Read the following:
1. G.O.Ms.No.216, GA (NRI) Dept., Dated: 07-10-2024.
2. Lr.No. C4/5957/2026, Collector, Kamareddy, Dated:19-08-2026.
3. Lr.No.CL1/302/2024,Collector, Nizamabad, Dated:15-09-2026.
4. RPO No.1429, Finance (EB1.1) Dept., Dated: 28-04-2026.
ORDER:
In the order 1st read above, the Government of Telangana, as part of its welfare measures, has decided to provide ex-gratia of ₹5.00 lakhs (Rupees five lakhs only) to the family members of deceased Gulf workers, who had from Telangana and die due to any cause in one of the seven Gulf countries (Bahrain, Kuwait, Iraq, Oman, Qatar, Saudi Arabia, and the United Arab Emirates) on or after 07.12.2023.
2. In the letters 2nd and 3rd cited above, the Collectors and District Magistrate Kamareddy and Nizamabad have stated that Government has accorded administrative sanction for a total amount of Rs.75,00,000/- (Rupees Seventy Five Lakhs) for 15 cases and Rs.85.00 lakhs (Rupees Eighty Five Lakhs) for 17 cases to Kamareddy and Nizamabad Districts respectively towards payment of Gulf Ex-Gratia of Rs.5.00 Lakhs to the family members/dependents of deceased Gulf workers. Meanwhile, upon verification of the online status of the said bills in the EMD Portal, it was observed that the status of all the (15) bills and (17) bills of Kamareddy and Nizamabad respectively is presently shown as "Rejected" and requested to reissue the amount to clear the said pending bills.
3. In the B.R.O. 4th read above, the Finance (EB5-I) Department has issued Budget release Order for an amount of Rs. 1,60,00,000.00 (One Crore Sixty lakh only) Scheme as additional funds towards extending financial assistance of Rs. 5.00 lakh each to the family members of deceased gulf workers in respect of (32) cases, comprising (15) cases from Kamareddy District and (17) cases from Nizamabad District.
4. After careful examination of the matter, the Government hereby accord sanction for an amount of Rs. 1,60,00,000.00 (One Crore Sixty lakh only) to the Collector and District Magistrate, Kamareddy and Nizamabad as ex-gratia of ₹5.00 lakhs (Rupees five lakhs only) to the family members of deceased Gulf workers mentioned in the following table:

Sl. No.	Name of the District	Ex-gratia allocated (in Rs. Lakhs)
1.	Nizamabad	75.00
2.	Kamareddy	85.00
	Total :	160.00

5. The amount sanctioned in para (3) above, shall be debited to the Head of Account " 2052 – Secretariat General Services, MH – 090 – Secretariat, 25 – State Sector Schemes, SH (14) NRI Cell, 500 – Other charges, 903 other Expenditure" and shall be met from the funds allotted for the Financial year 2026-2027.
6. The Collector and District Magistrate, Kamareddy and Nizamabad, shall take necessary action accordingly.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
AHMAD NADEEM
PRINCIPAL SECRETARY TO GOVERNMENT (POLL.)
To
The Collector and District Magistrate, Kamareddy and Nizamabad.
Copy to :
The P.S. to Pri. Secy. to Govt. (Poll.)
The Director, Treasuries and Accounts, Hyderabad.
The District Treasury Officer (through C&DM concerned).
The Asst. Secretary to Govt. (Claims), CAO, (along with Form 100).
//FORWARDED BY ORDER//
SECTION OFFICER

ఒక్కో గల్ఫ్ మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు. కామారెడ్డి జిల్లాలో 15, నిజామాబాద్ జిల్లాలో 17 మందికి సాయం.

వేగుచుక్క న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా పథకంలో భాగంగా మరో 32 మంది గల్ఫ్ కార్మికుల మృతుల కుటుంబాలకు మొత్తం రూ.1.60 కోట్ల ఆర్థిక సహాయం మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ నెల 3వ తేదీన సాధారణ పరిపాలన (ఎన్ఆర్ఐ) శాఖ జారీ చేసిన జీఓ నెం.1603 ద్వారా ఈ ఆర్థిక సహాయానికి పరిపాలనా అనుమతి లభించింది. ఇందులో కామారెడ్డి జిల్లాకు చెందిన 15 మంది మృతుల కుటుంబాలకు రూ.75 లక్షలు, నిజామాబాద్ జిల్లాకు చెందిన 17 మంది మృతుల కుటుంబాలకు రూ.85 లక్షలు మంజూరు చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.1 కోటి 60 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ఆమోదించింది.2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి, తెలంగాణకు చెందిన కార్మికులు బహ్రెయిన్, కువైట్, ఇరాక్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ దేశాల్లో మరణించిన సందర్భంలో... వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించింది.



13,629 అడుగుల ఎత్తులో ల్యాండింగ్..

వాయుసేన రికార్డు జల్వా!

వెబ్ డెస్క్, నవంబర్ 07:

లడఖ్‌లో భారత వాయుసేన అరుదైన ఫీట్ సాధించింది.. తూర్పు లడఖ్‌లోని న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో భారీ ఐఎల్-76ఎండీ రవాణా విమానాన్ని 13,629 అడుగుల ఎత్తులో విజయవంతంగా దించింది. ఈ తరహా విమానానికి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ల్యాండింగ్‌గా వాయుసేన ప్రకటించింది. ఎల్ఏసీకి సమీపంలోని ఈ ఎయిర్‌ఫీల్డ్‌లో గాలి సాంద్రత తక్కువగా ఉండటంతో ల్యాండింగ్ సవాల్‌గా మారింది. సెనిక రవాణా సామర్థ్యానికి ఇది మరో బూస్ట్!

ఎల్‌నినో, కాళేశ్వరం, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిస్తాం

భారాస నేతల కాసుల కక్కుర్తి వల్లే మేడిగడ్డ కూలిందని... ఈ కరవు కాలంలో కాళేశ్వరం నుంచి చుక్క నీరు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పేరు, ఊరు, అంచనాలు పెంచి రూ. 1.50 లక్షల కోట్ల వ్యయంతో భారాస ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం వాళ్ల హయాంలోనే నిరుపయోగమైందని విమర్శించారు. "కాళేశ్వరం అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశిస్తే.. భారాస నేతలు దిల్లీకి వెళ్లి నరేంద్రమోదీ ముందు మోకరిల్లి సీబీఐ విచారణను అడ్డుకున్నారు. వచ్చే నెలలో శాసనసభ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి కాళేశ్వరం, గోదావరి జలాలు, ఎల్‌నినోపై చర్చించి నిజాలు బయటపెడతాం. కొడంగల్ బాగుపడుతుందన్న అసూయతో భారాస నాయకులు కడుపునిండా విషం పెట్టుకుని.. అవినీతి జరిగిందంటూ బురద చల్లుతున్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేస్తా" అని సీఎం తెలిపారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో శనివారం ఆయన రాష్ట్రస్థాయి మెగా రైతుమేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.



మేడిగడ్డ పేరు చెబితే భయపడుతున్నారు

మేడిగడ్డ తామే కట్టామని గొప్పలు చెప్పుకొంటున్న భారాస నేతలు.. అది కూలిపోతే మాత్రం బాధ్యత తీసుకోవడం లేదు. దాని పేరెత్తితేనే భయపడుతున్నారు. కన్నెపల్లి పంప్ హౌస్‌ల నుంచి నీళ్లు వదలాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. కన్నెపల్లి పంపులను ఆన్ చేసి నీళు ఎత్తితే మరి మేడిగడ్డ ఎందుకు కట్టారు? మూడు పంపులు ఏకకాలంలో పనిచేసినప్పుడే ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతుంది. మేడిగడ్డ బ్యారేజీలో నీళ్లు నిల్వ లేకపోతే కన్నెపల్లి పంపులు పనిచేయవు. దీనివల్ల అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల్లోనూ నీళ్లు నిల్వ చేయలేని దుస్థితి వచ్చింది. సమ్మక్క సారక్క బ్యారేజీ నుంచి తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టుతో ఇప్పుడు లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా రైతాంగానికి నీరు అందిస్తున్నాం. ఈ వాస్తవాలను వక్రీకరించి భారాస నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

కొడంగల్‌కు వారు చేసిందేమీ లేదు

పదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగిన కేసీఆర్.. పాలమూరు జిల్లాలో ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలన్న ఆలోచన చేయలేదు. కొడంగల్‌కు కృష్ణా రైల్వే లైన్, సిమెంటు ఫ్యాక్టరీలు రాకుండా అడ్డుకున్నారు. ఈ ప్రాంతానికి సాగు, తాగు నీరు, చదువుకునే అవకాశాలివ్వలేదు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక మక్తల్-నారాయణపేట ఎత్తిపోతల పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆనాడు ఎకరానికి పరిహారం రూ.2 లక్షలు కూడా ఇవ్వలేదు. మా మంత్రి వాకిటి శ్రీహరి రైతులకు ఎకరానికి రూ.20 లక్షలు ఇప్పించారు. తమను గెలిపించలేదని ప్రజలపై కేసీఆర్ కుటుంబం పగబట్టింది. ఓటు వేయలేదనే కక్షతో ఆగం చేయాలని చూస్తున్నారు.

దిల్లీ.. నోయిడా మాదిరి అభివృద్ధి చేస్తాం

మీరు ఇచ్చిన ఈ అవకాశంతో ఇక్కడి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నా. మనకు మంచి రోజులు వచ్చాయి. అందరి సహకారంతో ఈ ప్రాంతానికి నిధులు వస్తున్నాయి. దిల్లీ నుంచి నోయిడా, ముంబయి నుంచి పుణె వరకు ఎలాంటి అభివృద్ధి జరిగిందో.. హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి లగచర్ల ఇండస్ట్రియల్ పార్క్ వరకు అభివృద్ధి చేసి దేశానికే మోడల్‌గా తీర్చిదిద్దుతాం. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం. కొత్తగా రూ.10 వేల కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంభించుకోబోతున్నాం. లగచర్ల విషయంలోనూ భారాస నేతలు అబద్ధాలు చెప్పి రైతులను భయపెట్టారు. అధికారుల మీద దాడి చేశారు. ఇప్పుడు ఆ రైతులే మూడు వేల ఎకరాలు ఇచ్చారు. అక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పెద్దపెద్ద కంపెనీలు వస్తున్నాయి. కొడంగల్ అంటే దేశం మొత్తం తెలిసే పరిస్థితి వచ్చింది. గౌరవం అయితే వచ్చింది.. అభివృద్ధి జరగాలి. పిల్లలకు ఉద్యోగాలు, పొలాలకు నీళ్లు రావాలి. తాండూరు కందిపప్పు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే విధంగా గుర్తింపు తెచ్చుకుంది. జొన్నలు, సజ్జలు, కందులు.. ఇలా ఆరుతడి పంటలు పండించాలంటే ఎవరైనా మా కొడంగల్ రైతులను చూసి నేర్చుకోవాలి. ఇప్పుడు సాంకేతిక నైపుణ్యం మారిపోయింది. వ్యవసాయంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులకు సంబంధించి ఈ మేళాను పెట్టాం.

మీరే ఆత్మబంధువులు..

మీకంటే నాకు ఆత్మ బంధువులు ఎవరూ లేరు. మూడేళ్లుగా ఒక్క రోజూ సెలవు లేకుండా పనిచేస్తున్నాను. అందరికీ ఆదివారం దీపావళి.. కొడంగల్ ప్రజలకు ఇవాళే పండగ వచ్చింది. ప్రజల అభిమానం మెండుగా ఉన్న నన్ను చూసి.. విపక్షంలో కొందరు.. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న చందంగా ప్రవర్తిస్తున్నారు. రేవంత్‌రెడ్డిలా కావాలంటే కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకునే ధైర్యం ఉండాలి. పిడుగులు మీదపడ్డా నమ్మినవారి కోసం నిలబడే తెగువ ఉండాలి. సంక్రాంతి తరువాత 'ప్రజా బలం' కార్యక్రమం నిర్వహిస్తాం. అప్పుడు ప్రతి గ్రామానికి వచ్చి అందరినీ కలుస్తా.



చైనా చొరబాటు అంటూ ఫేక్ ప్రచారం..

సైన్యం స్ట్రాంగ్ కౌంటర్!

వెబ్ డెస్క్, నవంబర్ 07:

అరుణాచల్‌లో చైనా సైన్యం 50 కిలోమీటర్లు చొచ్చుకొచ్చిందన్న ప్రచారాన్ని భారత సైన్యం ఖండించింది.. ఆరు ఎక్స్ ఖాతాల ద్వారా సమన్వయంతో తప్పుడు పోస్టులు పెట్టినట్లు గుర్తించింది. పాత వీడియోలు, సంబంధం లేని దృశ్యాలతో ప్రజల్లో భయాలు సృష్టిస్తున్నారని వెల్లడించింది. పాకిస్థాన్ ప్రాయోజిత ప్రచారమై ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసింది. సరిహద్దుల పేరుతో ఫేక్ న్యూస్ నమ్మొద్దని, అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని ప్రజలకు సూచించింది. దేశ భద్రతపై దుష్ప్రచారానికి సైన్యం గట్టి జవాబు ఇచ్చింది..

అంబర్‌పేటలో డ్రగ్స్ దందా డొంక కదిలింది!

డెల్టా కాలేజీ దగ్గర ఐదుగురు అరెస్ట్.. 25 గ్రాముల ఎండీఎంఏ సీజ్!

అంబర్ పేట, నవంబర్ 07:

అంబర్‌పేట ఆరో నంబర్ జంక్షన్‌లో డ్రగ్స్ దందాకు పోలీసుల చెక్ పెట్టిన్రు.. ఇన్ స్పెక్టర్ ముత్తు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.. డెల్టా జూనియర్ కాలేజీ దగ్గర ఎండీఎంఏ అమ్ముతున్న ఐదుగురిని పోలీసులు పట్టుకున్నారు. ప్రధాన నిందితుడు వేణుగోపాల్ గ్రాము రూ.5 వేలకు కొని.. రూ.10 వేలకు అమ్ముతున్నట్లు విచారణలో తేలింది. మరో ఇద్దరు సబ్ పెడ్లర్లుగా కమీషన్లకు పనిచేస్తున్నట్లు వెల్లడైంది. 25 గ్రాముల డ్రగ్స్, ఐదు ఫోన్లు, మూడు వాహనాలు కలిపి రూ.6.40 లక్షల విలువైన సొత్తు స్వాధీనం.



సరిహద్దు సైనికులతో దీపావళి..

మోదీ పండుగ ప్లాన్!

వెబ్ డెస్క్, నవంబర్ 07

దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.. చీకటిపై వెలుగు, చెడుపై మంచి విజయానికి దీపావళి ప్రతీక అని వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికులతో కలిసి పండుగ జరుపుకోనున్నట్లు వెల్లడించారు. కుటుంబాలకు దూరంగా దేశ రక్షణలో ఉన్న జవాన్ల సేవలను కొనియాడారు. వారి త్యాగాలు దేశానికి స్ఫూర్తి అని అభివర్ణించారు. సైనికులతో పండుగ.. జవాన్లకు ప్రధాని ఆత్మీయ అభివాదం తెలిసారు..




పోస్టుల పందేరానికి రంగం సిద్ధం..

హైకమాండ్ నజర్‌లో నేతల పనితీరు!

హైదరాబాద్, నవంబర్ 07:

తెలంగాణ కాంగ్రెస్‌లో నామినేటెడ్ పోస్టుల సందడి షురూ కానుంది! కార్పొరేషన్ చైర్మన్లతో పాటు డైరెక్టర్ పదవుల భర్తీకి కసరత్తు జోరుగా సాగుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. నేతలు, మంత్రుల పనితీరుపై ఏఐసీసీ నిఘా ఉందని, పార్టీ కార్యక్రమాల నివేదికలు ఢిల్లీకి చేరుతున్నాయని చెప్పారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపు కోసం అందరూ సమన్వయంతో పనిచేస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. పదవుల కోసం నేతల్లో ఫుల్ హడావుడి!



మాజీ ప్రేయసి కోసం 97 ఆర్టీఐలు..

1,887 ప్రశ్నలతో పిచ్చి పీక్!

వెబ్ డెస్క్, నవంబర్ 07:

తమిళనాడులో ఓ యువకుడి ఆర్టీఐ వ్యవహారం సంచలనమైంది.. మాజీ ప్రేయసి ఎక్కడుంటుంది, పెళ్లయిందా, ఎక్కడ పనిచేస్తుందంటూ ఏకంగా 97 దరఖాస్తుల్లో 1,887 ప్రశ్నలు సంధించాడు. విల్లుపురానికి చెందిన సంతోష్ తీరుపై రాష్ట్ర సమాచార కమిషన్ సీరియస్ అయింది. వ్యక్తిగత వివరాలు అడగడం చట్ట దుర్వినియోగమని దరఖాస్తులు తిరస్కరించి హెచ్చరించింది. గతంలో ఫోన్, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు పాల్పడ్డాడని, యువతి ఆత్మహత్యాయత్నం చేసిందని పోలీసుల నివేదికలో వెల్లడైంది. ప్రేమ పోయినా.. వేధింపుల పిచ్చి పోలేదా!

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

నలంద హైస్కూల్‌లో... ఘనంగా “దీపావళి వేడుకలు”.









భారతీయ సంస్కృతి ఎంతో గొప్పది..

పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్.

వేగుచుక్క న్యూస్, ఆర్మూర్:

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నలంద హై స్కూల్ యాజమాన్యం ప్రసాద్, సాగర్ లు పిలుపునిచ్చారు. పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద హైస్కూల్‌లో ముందస్తుగా దీపావళి పండుగ వేడుకలను శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా నిర్వహించారు. దీనితో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

ఈ సందర్భంగా నలంద హైస్కూల్ యాజమాన్య ప్రసాద్, సాగర్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి, ప్రతీక అని తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పండుగలు ప్రతిబింబాలని, విద్యార్థులు వాటి విశిష్టతను తెలుసుకోవాలని సూచించారు .అలాగే పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని కాలుష్య రహితంగా, సురక్షిత మైన పద్ధతుల్లో దీపావళి పండుగను జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. పండుగలు విద్యార్థుల్లో ఆనందం, ఐకమత్యం, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. పాఠశాలలో నిర్వహించిన దీపావళి వేడుకలు అందరిలో ఆనందోత్సాహాలను నింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐపిఇ హైదరాబాద్ డైరెక్టర్‌గా “ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి”.

వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (ఐపిఇ), హైదరాబాద్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి అపారమైన విద్యా, పరిపాలన మరియు సంస్థాగత నాయకత్వ అనుభవం ఉన్నవ్యక్తిగా పేరుగాంచారు. ఐపిఇలో డైరెక్టర్‌గా చేరకముందు, ఆయన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్, మరియు హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యా సంస్థల ముఖ్య కార్యనిర్వహణాధికారి వంటి పలు విశిష్ట పదవులను నిర్వహించారు.

వివిధ విద్యా మరియు బోధనా సంస్థలతో తనకున్న అనుబంధం ద్వారా ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి ఉన్నత విద్య మరియు ప్రజా పరిపాలనకు గణనీయమైన సేవలు అందించారు. ప్రస్తుతం, ఆయన ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఫిర్యాదుల పరిష్కార కమిటీకి అంబుడ్స్‌పర్సన్‌గా పనిచేస్తున్నారు.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రికున్న విస్తృతమైన విద్యా అనుభవం, పరిపాలనా నైపుణ్యం మరియు నాయకత్వం నుండి సంస్థ యొక్కవిద్యా నైపుణ్యాన్ని, పరిశోధనా కార్యక్రమాలను మరియు సంస్థాగత అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడం వంటి విషయాలలో ప్రయోజనం పొందాలని ఆశిస్తోంది.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో... సత్తా చాటిన “సత్యశోధక్” విద్యార్థిని.

రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచిన నిజామాబాద్ జట్టులో ప్రాతినిధ్యం..

స్వర్ణపతకం సాధించిన నర్మల స్నితికా రెడ్డి.

అభినందించిన పాఠశాల యాజమాన్యం ఆర్. నర్సయ్య.




వేగుచుక్క న్యూస్, సిరికొండ:

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు ఛాంపియన్‌గా నిలవగా, ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సిరికొండలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డి స్వర్ణపతకం సాధించి జిల్లాకే గర్వకారణంగా నిలిచింది.నవంబర్ 4 నుంచి 6వ వరకు సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల ప్రాంగణం (గర్ల్స్ ఎడ్యుకేషనల్ హబ్)లో తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది.ఈ పోటీల్లో సత్యశోధక్ పాఠశాలకు చెందిన నర్మల స్నితికా రెడ్డి నిజామాబాద్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు విజయంలో కీలక భాగస్వామిగా నిలిచి స్వర్ణపతకం కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన నిజామాబాద్ జిల్లా జట్టుకు ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిచేటి చందన రవీందర్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందజేశారు.ఈ సందర్భంగా సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేస్తూ, శనివారం పాఠశాలలో నర్మల స్నితికా రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని స్నితికా రెడ్డిని అభినందించారు. ఆమె సాధించిన విజయం పాఠశాలకు, జిల్లాకు గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

త్వరలో నిజామాబాద్‌లో.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు పర్యటన.

- ఎంపీ అర్వింద్ ధర్మపురి విజ్ఞప్తికి నితిన్ నబీన్ సానుకూల స్పందన.

వేగుచుక్క న్యూస్,నిజామాబాద్:



దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపడుతున్న వివిధ యాత్రలు, కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్‌లో కూడా పర్యటించి, యాత్ర నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్‌ను కోరారు.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పార్టీకి ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, ఇక్కడ పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. జాతీయ స్థాయి నాయకత్వం నిజామాబాద్‌లో పర్యటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొనడంతో పాటు, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఎంపీ అర్వింద్ విజ్ఞప్తిపై జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని, పర్యటన తేదీలు, కార్యక్రమాలు ఖరారైన వెంటనే నిజామాబాద్‌లో కూడా యాత్ర నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తానని ఎంపీకి తెలిపారు.జాతీయ అధ్యక్షులు తన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించడం పట్ల ఎంపీ అర్వింద్ ధర్మపురి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ పర్యటన ఖరారైన అనంతరం నిజామాబాద్ పర్యటనకు సంబంధించి తగిన ఏర్పాట్లు, కార్యక్రమాల రూపకల్పనపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు.దీపావళి పండుగ అనంతరం ఢిల్లీలో జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్‌ను ప్రత్యక్షంగా కలిసి, నిజామాబాద్ పర్యటనకు అధికారికంగా ఆహ్వానించనున్నట్లు ఎంపీ అర్వింద్ వెల్లడించారు.జాతీయ అధ్యక్షుల పర్యటన ద్వారా నిజామాబాద్ ప్రాంతంలో పార్టీ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని, కార్యకర్తలకు జాతీయ నాయకత్వంతో నేరుగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.

టీయూ దక్షిణ ప్రాంగణంలో ఘనంగా “రంగోలి - దీపోత్సవం 2026”.









వేగుచుక్క న్యూస్, బిక్కనూర్:

తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్--6 ఆధ్వర్యంలో రంగోలి, దీపోత్సవం--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, ఆకులు, పూలు, మట్టి ప్రమిదలతో ప్రాంగణాన్ని అందంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖా సుదర్శన్, జంగంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీవాణి వాసు యాదవ్ హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన రంగోలి ముగ్గులను పరిశీలించి, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను అందజేశారు. విద్యార్థులు రూపొందించిన రంగోలీలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడంతో పాటు పండుగ విశిష్టతను చాటిచెప్పాయని వారు ప్రశంసించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై రంగోలి పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళల పాత్ర దేశ నిర్మాణంలో, కుటుంబ వ్యవస్థలో ఎంత కీలకమో తెలియజేసే అంశాలతో పాటు, సేవ్ వాటర్ -- నీటిని కాపాడండి. సేవ్ నేచర్ -- ప్రకృతిని పరిరక్షించండి. రీసైకిల్ అండ్ రీయూజ్ -- పునర్వినియోగాన్ని ప్రోత్సహించండి. గ్రీన్ దీపావళి -- పర్యావరణహిత దీపావళిని జరుపుకోండి. సేవ్ ఎనర్జీ -- విద్యుత్‌ను ఆదా చేయండి. వంటి సామాజిక, పర్యావరణ అంశాలను రంగోలీల ద్వారా విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే రాజేశ్వరి, హాస్టల్ వార్డెన్ జి సునీత, శ్రీకాంత్, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ హరిత, డాక్టర్ లలిత, డాక్టర్ నాగరాజు, సంతోష్ గౌడ్, డాక్టర్ రమాదేవి, పోతన్న, సునీల్, విజయ్, శ్రీకాంత్, మహిపాల్, వివిధ డిపార్ట్‌మెంట్ల అధ్యాపకులు పాల్గొన్నారు.

‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

అధికారులతో సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

వేగుచుక్క న్యూస్,నిజామాబాద్




: నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆర్థిక తోడ్పాటును అందిస్తూ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తి అయిన గృహాలలో దీపావళి పండుగను పురస్కరించుకుని ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం ఈ కార్యక్రమం అమలు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమై సూచనలు చేశారు. ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లలో దీపావళి పండుగ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దివ్వెలు వెలిగించి, ప్రత్యేక సంబురాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు తమ సొంత ఇంటిలో తొలి దీపావళి వేడుకను ఆనందోత్సాహంతో జరుపుకునేలా ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబించేలా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఇంచార్జి హౌసింగ్ పీ.డీ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, ఎం.ఎస్.ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



నిద్రపోరా బాబూ.. ఓటేయరా సామీ!
బిగ్‌బాస్‌లో డేంజర్ బెల్స్!

సిన్మా నవంబర్ 07:

బిగ్‌బాస్ పదో సీజన్‌లో తొమ్మిదో వారం ఎలిమినేషన్ కాకా రేపుతోంది.. ఏకంగా పది మంది నామినేషన్‌లోకి వచ్చారు. తాజా ఓటింగ్‌లో ముఖేష్ గౌడ 32 శాతంతో టాప్‌లో ఉండగా, టెంపర్ వంశీ 25 శాతంతో సెకండ్ ప్లేస్‌లో ఉన్నాడు. శివ, సుధీర్ రెడ్డి మాత్రం డేంజర్ జోన్‌లో కొట్టుమిట్టాడుతున్నారు. సెలబ్రిటీల ప్రచారం చేసినా సుధీర్‌కు ఓట్లు అంతంతే! ఈ వారం ఎవరి ప్యాకప్.. ఎవరి సేవ్? ఆడియన్స్ ఓటే ఫైనల్!



జుట్టు జిల్వా.. వెండి గాజుల హొయగావుమా!

సిన్మా నవంబర్ 07:

ట్రెండీ లుక్‌తో అవ్నీత్ కౌర్ అదరగొట్టింది.. పొడవాటి ఉంగరాల జుల్ఫ్‌లో చేయి పెట్టి, మణికట్టుకు వెండి గాజులు తొడిగి స్టైలిష్ పోజిచ్చింది. ఫ్యాషన్ కా జల్వా..

డాక్టర్ ఫిర్యాదుతో అరెస్టులు..
ఇప్పుడు ఆయనపైనే రేప్ కేసు!

సిన్మా, నవంబర్ 07:కొచ్చిలో మలయాళ సినీ నటీనటుల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది.. అత్యవసర వైద్యం పేరుతో పిలిచి తనపై దాడిచేసి రూ.3.5 లక్షల వస్తువులు దోచుకున్నారని 41 ఏళ్ల డాక్టర్ ఫిర్యాదు చేశాడు. నటి అతుల్య చంద్ర, నటుడు బిబిన్ పెరుంబిల్లి సహా ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా నటి తరఫు బంధువు ఫిర్యాదుతో అదే డాక్టర్‌పై అత్యాచారం, లైంగిక వేధింపుల కేసు నమోదైంది. ఇరువైపులా ఆరోపణలు.. పోలీసులకు డబుల్ టెన్షన్! విచారణ కొనసాగుతోంది.








బాస్ నమ్మకానికి బొక్క..
రూ.170 కోట్లతో లగ్జరీ లైఫ్!

వెబ్ డెస్క్, నవంబర్ 07

:అమెరికాలో లిజ్‌బెత్ షెర్మన్ అనే ఉద్యోగిని పదేళ్ల పాటు యజమాని సొమ్ముతో సొంత సామ్రాజ్యం నిర్మించుకుంది! బ్యాంకు ఖాతాల నిర్వహణ బాధ్యతను అడ్డుపెట్టుకుని సుమారు రూ.170 కోట్ల మేర మోసానికి పాల్పడింది. లూయిస్ విట్టన్ బ్యాగులు, రోలెక్స్ వాచీలు, ప్రైవేట్ జెట్ ప్రయాణాలు.. ఏకంగా లగ్జరీ దర్బార్ నడిపింది. 1,500కు పైగా ఖరీదైన వస్తువులు బయటపడ్డాయి. వైర్ ఫ్రాడ్ నేరాన్ని అంగీకరించిన ఆమెకు 2027 మార్చి 22న శిక్ష ఖరారు కానుంది. బాస్ నమ్మకం బోల్తా..



సిన్మా నవంబర్ 07:

సిల్వర్ సీక్వెన్స్ డ్రెస్‌లో అనన్య పాండే మెరిసిపోయింది.. చేతులపై పలుచటి తెల్లటి దుపట్టా, మెడలో డైమండ్ నెక్లెస్, చెవులకు మెరిసే ఇయర్ రింగ్స్‌తో కిరాక్ లుక్ ఇచ్చింది. స్టైల్ కా జల్వా.. ఫ్యాన్స్‌కు ఫుల్ ఫిదా.

వెండి వెలుగులు.. అనన్య అందాల మెరుపులు!

సిన్మా, నవంబర్ 07:పండుగ దుస్తుల్లో మాలవిక మోహనన్ అదుర్స్ అనిపించింది! ముత్యాల నగిషీలతో మెరిసే వస్త్రధారణలో హైఫ్యాషన్ హుస్న్ చూపించింది. తాజా ఫొటోషూట్‌లో నవాబీ నజాకత్‌తో కెమెరాకు పోజులిచ్చి నెట్టింట సందడి చేసింది!

ముత్యాల మెరుపు.. మాలవిక మస్త్ లుక్!

పండక్కి మెగాస్టార్ మాస్ ధమాకా..
వాయిదా రూమర్లకు కోన కౌంటర్!

సిన్మా నవంబర్ 07

:మెగాస్టార్ చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న 'కాకా' సినిమాపై వాయిదా రూమర్లకు రచయిత కోన వెంకట్ ఫుల్‌స్టాప్ పెట్టారు.. జనవరి 13న సంక్రాంతి బరిలోకి దిగడం పక్కా అని క్లారిటీ ఇచ్చారు. ఫేక్ న్యూస్‌కు రెస్ట్ ఇన్ పీస్ అంటూ సోషల్ మీడియాలో గట్టి కౌంటర్ ఇచ్చారు. భారీ బడ్జెట్‌తో కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్



కిటికీ ఫ్రేమ్ విరిగి ప్రాణం పోయింది.. ప్రైజిల్ హోటల్‌లో విషాదం!

వెబ్ డెస్క్, నవంబర్ 07:
బ్రెజిల్‌లోని సావో లూయిస్ హోటల్‌లో ఘోర ప్రమాదం జరిగింది.. 26 ఏళ్ల రెనాటా ఏడో అంతస్తు కిటికీ దగ్గర కూర్చుని ఉండగా అల్యూమినియం ఫ్రేమ్ విరిగి కిందపడింది. తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోయింది. ఘటన సీసీటీవీలో రికార్డైంది. ప్రియుడి ప్రమేయంపై అనుమానాలు వ్యక్తమైనా, అతడు తోసినట్లు ఆధారాలు లేవని పోలీసులు తెలిపారు. కిటికీ నిర్వహణలో లోపాలున్నాయా అనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. ఇద్దరు పిల్లల తల్లిని కోల్పోయిన కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది!



నిద్రపోతే లక్షలు.. హైదరాబాద్ కరీంకు
వైల్డ్‌కార్డ్ ధమాకా!

వెబ్ డెస్క్, నవంబర్ 07:

పడక మీద పడుకుంటే పైసలు రావని ఎవరు చెప్పిన్రు? ముంబైకి చెందిన జినియా ఛటర్జీ నిద్రపోటీలో ఏకంగా రూ.9.6 లక్షలు గెలుచుకుంది! వేక్‌ఫిట్ స్లీప్ ఇంటర్న్‌షిప్ ఐదో సీజన్‌లో రెండు లక్షలకు పైగా దరఖాస్తుల నుంచి పది మంది ఎంపికయ్యారు. అరవై రోజుల నిద్ర పరీక్షలు, సరదా టాస్కుల్లో జినియా టాప్ స్కోరు సాధించింది. హైదరాబాద్‌కు చెందిన కరీమ్ ఖాన్ వైల్డ్‌కార్డ్ ఎంట్రీతో ఫైనల్‌కు చేరడం మరో విశేషం. నిద్రలోనూ పోటీ.. మెలకువలోనూ మనీ.. ఇదీ అసలైన స్లీప్ బిజినెస్!

